**4వ పాఠం** **ఏప్రిల్ 17-23**

# నిత్య నిబంధన

**సబ్బాతు మధ్యాహ్నము** **ఏప్రిల్ 17**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : నిర్గమ 3:14; ఆది 17:1-6; 41:45; దాని 1:7; ఆది 15:7-18; ఆది 17:1-14; ప్రకటన 14:6,7.**

**కంఠతవచనం: "నేను నీకును నీ తరువాత నీ సంతానమునకు దేవుడనైయుండునట్లు నాకును, నీకును, నీ తరువాత వారి తరములలో నీ సంతతికిని మధ్య నా నిబంధనను నిత్య నిబంధనగా స్థిరపరచెదను" (ఆది 17:7).**

చిన్నతనములో వచ్చిన న్యూమోనియా (ఊపిరితిత్తుల శోధము) వ్యాధి దాని వలన కలిగే పరిణామములను స్పష్టముగా ఎంతమంది గుర్తుంచుకుంటారు? జ్వరముతో బాధపడుతూ సరిగా నిద్రపట్టని స్థితిలో మనము పండుకొని యుండగా మన తల్లి లేక తండ్రి వచ్చి ఆ మసక చీకటిలో కుర్చీ వేసుకొని మన పడక ప్రక్కన కూర్చొని యుండుట చూస్తుంటాము.

అదే రీతిగా మానవ అనుభవములో ఒక అలంకారముగా చూసినప్పుడు జలప్రళయము తరువాత పాప రోగముతో అవినీతి చీకటిలో కూరుకొనిపోయిన ఈ లోకము యొక్క పడక ప్రక్కన దేవుడు కూర్చొని యున్నాడు. ఈ కారణమును బట్టి విశ్వాసియైన తన సేవకుడైన అబ్రామును వెలుపలకు రమ్మని పిలిచి, అతని ద్వారా జనులను ఏర్పరచుకొని తనను గూర్చి మరియు తాను అనుగ్రహించు రక్షణను గూర్చిన జ్ఞానమును వారికి ఉపదేశించి వారి ద్వారా ఇతరులకు ఆ విషయాలను బోధించే బాధ్యతను ఆ జనమునకు అప్పగించాలని దేవుని యొక్క ప్రణాళికయై ఉన్నది.

అందుచేత దేవుడు అబ్రాముతోను మరియు అతని సంతతితోను ఒక నిబంధన చేసుకొని మానవజాతిని పాపముల యొక్క ఫలితముల నుండి రక్షించాలనే తన ప్రణాళికను గూర్చి నొక్కి చెప్పెను. భయానక పరిస్థితిలో ఉన్న తన లోకమును ఒంటరిగా విడిచి పెట్టి వేయాలనే తలంపు ప్రభువైన దేవునికి ఏమాత్రములేదు. నిబంధన ద్వారా బయలుపర్చిన ఇంకా ఎక్కువ దీవెనలను గూర్చి ఈ వారము అధ్యయనము చేయబోవుచున్నాము.

## ఈ వారము పాఠములోని ముఖ్యాంశములు

దేవుని యొక్క పేరేమిటి? దాని అర్థమేమిటి? అబ్రాముతో తనను తాను పరిచయము చేసుకొనుటకు వాడిన పేర్ల యొక్క ప్రాముఖ్యత ఏమిటి? తనను తాను పరిచయము చేసుకొనుటకు ఏ పేర్లను ఉపయోగించెను? అబ్రాము యొక్క పేరును అబ్రహాముగా ఎందుకు దేవుడు మార్చెను? పేర్లు ఎందుకు ప్రాధాన్యతను పొందాయి? నిబంధనకు జతగా ఎటువంటి షరతులు మరియు విధులు చేర్చబడినవి?

– ఏప్రిల్ 24 సబ్బాతుదినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **ఏప్రిల్ 18**

## యెహోవా (యెహ్వె) మరియు అబ్రహాముతో చేసిన నిబంధన

"మరియు ఆయన – నీవు ఈ దేశమును స్వతంత్రించుకొనునట్లు దాని నీకిచ్చుటకు కల్దీయుల ఊరను పట్టణములో నుండి నిన్ను ఇవతలకు తీసుకొనివచ్చిన యెహోవాను నేనే అని చెప్పినపుడు" (ఆది 15:7).

పేర్లు కొన్నిసార్లు వ్యాపార చిహ్నములుగా ఉంటాయి. వాటికి సంబంధించి మన మనస్సులలో కొన్ని విశేష గుణములు ముద్రింపబడి యుండుట వలన ఆ పేరును వినినప్పుడు ఆ గుణములను జ్ఞప్తికి తెచ్చుకుంటాము. ఉదా: ఆల్బర్టు ఐన్‌స్టీన్; మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, గాంధీ లేక దోర్కా అనబడే పేర్లను గురించి ఆలోచించినపుడు ఏ ప్రత్యేకతలు మనకు గుర్తుకు వస్తాయి? ప్రతి ఒక్కరు కొన్ని విశేష గుణములు మరియు ఆదర్శములను కలిగియుంటారు.

బైబిలు కాలములలో సమీప ప్రాచ్యం లేక సమీప తూర్పు దేశ ప్రజలు పేర్లకన్న వాటి అర్థములకు చాలా ప్రాధాన్యతనిచ్చేవారు. "హెబ్రీయులు ఎల్లప్పుడు ఒక పేరును గూర్చి ఆలోచించినపుడు ఆ వ్యక్తి యొక్క గత విశేష గుణములలో ఏదో ఒక దానిని వారి మనస్సులలో పెట్టుకొని లేక అప్పటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆయా వ్యక్తులకు పేర్లు పెట్టేవారు" –ఎస్ డి ఎ బైబిలు వ్యాఖ్యానము, సంపుటి 1, పుట 523.

దేవుడు మొదటగా అబ్రహాముతో చేసిన నిబంధన బాంధవ్యములోనికి ప్రవేశించినపుడు ఆ పితరునికి తనకు తానుగా తన పేరును "యెహ్వె" గా పరిచయము చేసుకున్నాడు. దానినే యెహోవాగా తర్జుమా చేయడం జరిగింది. ఆది 15:7లో 'నిన్ను ఇవతలకు తీసుకొనివచ్చిన యెహోవాను నేనే" అని చెప్పెను.

పాతనిబంధన గ్రంథములో "యెహ్వె" అనే పేరు 6828 సార్లు కనిపిస్తున్నా అది కొన్నిసార్లు రహస్యమయముగా ఉన్నది. "ఉన్నాను" అనే క్రియాపదమును సూచించే భావము అందులో ఉన్నది. ఇంకా లోతుకు వెళ్ళినట్లైతే "శాశ్వతమైనవాడు" "సజీవుడైనవాడు" స్వయంగా జీవించువాడు, స్వయం సమృద్ధి కలిగినవాడు, శాశ్వతముగా జీవించువాడు మొదలైన దైవలక్షణములు కలిగియున్నట్లు "యెహ్వె" యెహోవా పేరులోని అర్థములైయున్నవి. ప్రభువైన దేవుడు అని పిలువబడె యెహోవా సజీవుడైన దేవుడు మరియు జీవమునకు మూలాధారమైనవాడు. అదే అన్యదేవతల విషయములో చూచినప్పుడు, వాటిని ఆరాధించేవారి ఊహలలో జీవించియున్నట్లు భావిస్తారు తప్ప వారికి ఉనికి అన్నదే లేదు.

దేవుడే స్వయముగా తన నామము యొక్క భావమును నిర్గమ 3:14లో 'నేను ఉన్నవాడను' అని వివరిస్తూ మోషేతో చెప్పియున్నాడు. దీనిని బట్టి ఆయన ఉనికిలోని యథార్థతను గూర్చి చెప్పుటయేగాక, ఆయన వర్తమాన భూత భవిష్యత్ కాలములలో పరిపాలించువాడు ఆయనేయని ధృవీకరించుచున్నాడు.

'యెహ్వె' లేక యెహోవా అనునది దేవుని యొక్క వ్యక్తిగత పేరు. అబ్రామును ఊరు అను పట్టణము నుండి వెలుపలకు పిలిచి అతనితో నిబంధన చేసుకొనిన సందర్భములో దేవుడు తన పేరును ప్రకటించెను. ఆది 12:1-3 దేవుని యొక్క పేరును అబ్రాము తెలుసుకోవాలనియు దాని నుండి వచ్చు జ్ఞానముతో దేవునియందు మరియు ఆయన చేసిన వాగ్దానములయందు నమ్మకముంచులాగున నేర్చుకుంటామని ఆయన ఉద్దేశము (కీర్తన 9:10; 91:14).

**'యెహ్వె' యెహోవా అనే పేరును వినినప్పుడు ప్రతిస్పందనగా మీ మనస్సులోనికి వచ్చే ఆయన విశేష గుణములు ఏమిటి? మీ తలంపులు ఆయన ప్రేమ, దయ, సంరక్షణను గూర్చి వస్తాయా లేక భయము, ఖచ్చితము, క్రమశిక్షణ గూర్చి వస్తాయా? యేసు నామమును విన్నపుడు ఎట్టి ఆలోచనలు మీ మనస్సులోనికి వస్తాయి?**

**సోమవారం** **ఏప్రిల్ 19**

## ఎల్ షడ్డాయ్

"అబ్రాము తొంబది తొమ్మిది ఏండ్ల వాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై -నేను సర్వశక్తిగల దేవుడను. నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవైయుండుము" (ఆది 17:1) అని చెప్పెను.

యెహోవా దేవుడు అబ్రాముకు అనేకసార్లు ప్రత్యక్షమయ్యాడు (ఆది 12:1,7; ఆది 13:14; ఆది 15:1,7,18). ఇపుడు పైన పేర్కొనబడిన వాక్య ప్రకాము "యెహ్వె' మరొకసారి అబ్రాముకు ప్రత్యక్షమై తనను తాను "సర్వశక్తిగల దేవుడు"గా పరిచయము చేసుకున్నాడు. 'సర్వశక్తిగల దేవుడు' ఎల్ షడ్డాయ్ అనే పేరులో మొదట 'ఎల్' అనే భాగమును దేవునికి ప్రధానమైన పేరుగా సెమిటిక్ భాషను మాట్లాడే హెబ్రీయులు పెట్టారు. ఎల్-షడ్డాయ్ అనే పేరులోని రెండవ భాగమైన షడ్డాయ్ అనే మాటకు సరియైన అర్థము తెలియకుండెను. అందుచేత ఎల్ అనే మాటకున్న భావముతో సర్వశక్తిమంతుడు అని అర్థమునిచ్చే పేరు సిసలైనదిగా గుర్తింపు పొందినది. (యెషయా 13:6 మరియు యోవేలు 1:15తో పోల్చిచూడుడి) బలహీనులైన మానవులకు శక్తిమంతుడైన దేవుడు ఉన్నాడు అనే విషయాన్ని ఆ పేరు వివరించుచున్నది.

**ఆది 17:1-6 చదువుడి. సమస్తమును ఇందులో ఇమిడియున్నవి అని అర్థము చేసుకొనుటకు ఈ వాక్యములు సహాయపడుచున్నవి. ఈ సమయములో అబ్రాముకు యెహోవా దేవుడు తన బలమును, శక్తిని గూర్చి చెప్పవలసిన అవసరము ఏమిటి? తన బలమును, శక్తిని నమ్మవలసియున్నదని దేవుడు చెప్పుచున్నాడా? ముఖ్యముగా ఆది 17:6 చదువుడి.**

------------------------------------------------

------------------------------------------------

ఉన్నది ఉన్నట్లు తర్జుమా చేసినట్లయితే ఆది 17:1-6ను ఈ విధముగా వ్రాయవచ్చును. "యెహోవా అబ్రాముకు ప్రత్యక్షమై" నేను ఎల్ షడాయ్ 'సర్వశక్తిగల దేవుడను,

నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవైయుండుము. నాకును నీకును మధ్య నా నిబంధనను చేయుదును. నిన్ను అత్యధికముగా అభివృద్ధి చేయుదును. నీవు అనేక జనములకు తండ్రివగుదువు అని చెప్పెను. ఎల్‌షడ్డాయ్ సర్వశక్తిగల దేవుడు యాకోబును కాపాడును, దీవించును. అభివృద్ధి పరచును అని ఇస్సాకు కూడా అదే దేవుని గూర్చి మాట్లాడుచున్నాడు (ఆది 28:3).

అటువంటి వాగ్దానమునే ఎల్–షడ్డాయ్ సర్వశక్తిగల దేవుడు చేసినట్లు ఆది 35:11; 43:14, 49:25లో కనిపిస్తున్నది. ఫలించి అభివృద్ధి చెందుము అని 'ఎల్' శక్తిగల దేవుడు మరియు షడ్డాయ్ సంపదను అనుగ్రహించే దేవుడు, ఎవరైతే ఆయనను విశ్వాసముతో వెదకి మరియు ఆయనకు విధేయులైయుంటారో అటువంటి వారిపై సంపదను అనుగ్రహించెదనని వాగ్దానము చేయుచున్నాడు.

**గులాబి పువ్వును వేరువేరు పేరుతో పిలిచినను దాని సువాసనలో మాత్రము ఎటువంటి మార్పు ఉండదు. అయినప్పటికి దేవునిని బలహీనుడైన దేవుడు అస్థిరమైన దేవుడు అని పేరు పెట్టి పిలిచిన యెడల అట్టి దేవుని నుండి నీకు ఎటువంటి ఆదరణ మరియు నిరీక్షణ కలుగును? ఈ పేర్లను తీసివేసి 'సర్వశక్తిగల దేవుడు' అని పిలిచినప్పుడు అది నీ విశ్వాసమునకు మరియు ఆయనయందు నమ్మకము పెట్టుకొనుటకు ఏవిధముగా సహాయపడుతుంది? అదే సమయములో ఎల్‌షడ్డాయ్ అనే పేరు ఏవిధముగా ఆదరణనిస్తుంది?**

మంగళవారం ఏప్రిల్ 20

## అబ్రాము నుండి అబ్రహాముగా మార్చెను (ఆది 17:4,5)

దేవుని యొక్క పేర్లకు ఆధ్యాత్మిక మరియు వేదాంతపరమైన అర్థము ఉన్నప్పటికిని, ఆ విధముగా పేర్లను ఉపయోగించడము దేవునికే చెల్లినది అని అనుకొనలేము. సమీప తూర్పు దేశాలలో పురాతన కాలము నుండి మనుష్యుల యొక్క పేర్లకు అర్థములేని విధముగా ఉంటాయి అని తరచు మనము భావించవచ్చు. ఒక బాలికకు 'మరియ' లేక 'సుశీ' అని పేరు పెట్టడానికి మనకు అంతకష్టమైన పనికాదు. అయితే పురాతన కాలము నాటి హెబ్రీయులు మానవ పేర్లు అనగానే వాటికి ఎంతో లోతైన ఆధ్యాత్మిక భావము కలిగి యుండాలో తల్లిదండ్రుల యొక్క కోరిక ప్రకారము వారు పొందిన మేలులను తలంచుకొని దానికి తగినట్లు ఒక చిన్న వాక్యము లేక కొన్ని పదముల సముదాయము ఆ పేర్లలో ఇమిడియుండే విధముగా సమకూర్చేవారు. ఉదా:– దానియేలు అనే పేరునకు "దేవుడు న్యాయాధిపతి" యోవేలు అనగా 'యెహ్వె (యెహోవా) దేవుడైయున్నాడు నాతాను అనగా "దేవుని యొక్క వరము" అనే అర్థములు ఆ పేర్లలో ఉన్నవి.

మనుష్యుల పేర్లకు అర్థమున్నది కాబట్టి వారి జీవితములో వచ్చిన మార్పులకు అనుగుణ్యముగా వారి పేర్లలో ఆ మార్పు కనిపించే విధముగా ఆ పేర్లను మార్చి వేసేవారు.

**ఈ క్రింది వాక్యాలను చదువుడి. అవి ఏ పరిస్థితులను గూర్చి వివరించుచున్నవి? ఆ పరిస్థితులలో పేర్లను ఎందుకు మార్చివేసారు?**

ఆది 32:28 ....................................................................

ఆది 41:45 ....................................................................

దానియేలు 1:7 ..............................................................

ఒక విధముగా ఎవరైనా ఒక పేరుతో పిలువబడినప్పుడు ఆ పేరులో ఇమిడియున్న భావమును గ్రహించుటకు నవీన కాలములో కూడా అంత కష్టమైన విషయమేమియు కాదు అవి కొంత నేర్పును లేక కొంత వివేకమును గురించి వివరించవచ్చును. ఉదా:- ఎవరినైనా నిత్యము "తెలివిలేనివాడు" లేక "కురూపియైన" వాడు అని పిలిస్తే త్వరలో ఆ లక్షణాలు ఆవిధముగా పిలువబడిన వ్యక్తులపై ప్రభావము చూపవచ్చు.

దీనిని మనసులో పెట్టుకొని చూచినప్పుడు దేవుడు అబ్రాము యొక్క పేరును అబ్రాహాముగా మార్చడమును గూర్చి అర్థము చేసుకొనడం అంత కష్టమైన విషయము కాదు. 'అబ్రాము' అనగా 'తండ్రి హెచ్చించబడెను' అని అర్థము. అదే విధముగా అబ్రహాము అనగా అనేక జనములకు తండ్రి అని అర్థమునిస్తున్నది. నిబంధన వాగ్దానమును గమనించినట్లయితే "నీకు అత్యధికముగా సంతాన వృద్ధి కలుగజేసి నీలో నుండి జనములు వచ్చునట్లు నియమించుదును రాజులును నీలో నుండి వచ్చెదరు" (ఆది 17:6) అని దేవుడు వాగ్దానము చేయుట ద్వారా 99 సం॥ వయస్సు, పిల్లలు పుట్టని వృద్ధురాలైన భార్య కలిగిన అబ్రాహాముకు బహుశ: దేవుడిని నమ్ముటకు అతని పేరు మార్పు చేయబడుట మరియు నిబంధన వాగ్దానము సహాయపడి ఉంటాయి.

బుధవారం ఏప్రిల్ 21

## నిబంధనలో ఇమిడియున్న దశలు (ఆది 12:1,2)

పైన పేర్కొనబడిన రెండు వాక్యాలలో అబ్రాముకు దేవుడు చేసిన నిబంధన వాగ్దానము యొక్క మొదటి దశ బయలుపర్చబడెను. దేవుడు అబ్రాము యొద్దకు వచ్చి ముందుగా ఒక ఆజ్ఞ ఇచ్చి అటు తరువాత ఒక వాగ్దానము చేసెను. దేవుని కృప యొక్క ప్రత్యేక నిబంధనలో ఒక ప్రధానపాత్రను పోషించుటకు దేవుడు ఎంతో దయతో అబ్రామును ఎన్నుకొనెను. అతనికివ్వబడిన ఆజ్ఞలో దేవునియందు పరిపూర్ణమైన నమ్మకము ఉన్నదని నిరూపించుకొనే పరీక్ష చేర్చబడినది (హెబ్రీ 11:8) వాగ్దానము (ఆది 12:1-3,7) ప్రత్యేకించి అబ్రాము యొక్క సంతానమునకు చేయబడినను అంతిమముగా ఆ వాగ్దానము సర్వ మానవాళికి చెందినదై యున్నది (ఆది 12:3; గలతీ 3:6-9).

**దేవుడు అబ్రాముతో చేసిన నిబంధన యొక్క రెండవ దశ (ఆది 15:7-18లో కనిపిస్తుంది. వాటిలోని ఏ వాక్యములలో నిబంధనలోని మొదటి దశలో ఉన్న మెట్లు తిరిగి కనిపిస్తున్నాయి?**

**దేవుడు మనుష్యుని యొద్దకు వచ్చుట - వాక్యములు ................................**

**మానవుని విధేయతకు పిలుపునిచ్చుట -వాక్యములు ................................**

**దైవికమైన వాగ్దానము - వాక్యములు ................................................**

రెండవ దశలోని గంభీరమైన లేక పవిత్రమైన ఆచారమును వివరిస్తూ ప్రభువైన

దేవుడు అబ్రాముకు కనిపించి ఖండించబడిన జంతువుల ఖండములు జాగ్రత్తగా అమర్చబడియుండగా ఆఖండముల మధ్య ఆయన నడచిపోయెను. అక్కడకు తేబడిన మూడు జంతువులలో ఒక్కొక్క దానిని రెండు భాగములుగా నడుమకు ఖండించి దేని ఖండమును దాని ఖండమునకు ఎదురుగా కొంత ఖాళీ ఉంచి అమర్చెను. పక్షులు ఖండింపబడలేదు. ఎవరైతే ఆ నిబంధనలో పాల్గొనుచున్నారో వారు అందులో ఉన్న అన్ని విషయాలకు పవిత్రముగాను మరియు శాశ్వతముగాను విధేయత చూపిస్తామని లాంఛన ప్రాయముగా ప్రమాణము చేసినట్లుగా ఆఖండముల మధ్య నడచిపోయెను.

**అబ్రహాముతో దేవుడు చేసిన నిబంధనలోని మూడవది మరియు చివరిదశలో ఏమి సంభవించినదో వివరించుము? (ఆది 17:1-14) చూడుడి.**

-----------------------------------------------

-----------------------------------------------

సమస్త జనులను రక్షించాలనే దేవుని యొక్క కోరిక మరియు ఆయన రూపొందించిన విధానము "అబ్రహాము" అనే పేరులోని భావము ద్వారా నొక్కి చెప్పడం జరిగింది. అనేక జనములు అనగా యూదులు మరియు అన్యులు అందులో చేర్చబడియున్నారు. వాగ్దానము చేయబడిన మెస్సీయా యొక్క యోగ్యతలపైన నమ్మకము కలిగియున్నవారు అబ్రహాము యొక్క నిజమైన సంతానముగా (వారసులుగా) పరిగణింపబడుదురని నూతన నిబంధన చాలా స్పష్టముగా తెలియజేయుచున్నది (గలతి 3:7,29) నేటికి ఆ అభిప్రాయములో ఎటువంటి అనుమానము లేదు.

**ప్రకటన 14:6,7లోని మొదటి దూత వర్తమానమును చదువుడి. అబ్రహాముతో చేసిన నిబంధనకును ఇక్కడ దూత చెప్పిన విషయాలకు మధ్య నీవు ఏయే సమాంతర విషయాలను చూడగలవు? ఏవిధంగా ఆ విషయాలు సమానము?**

గురువారం ఏప్రిల్ 22

## నిబంధనలోని బాధ్యతలు

"ఎట్లనగా యెహోవా అబ్రహామును గూర్చి చెప్పినది అతనికి కలుగజేయునట్లు తన తరువాత తన పిల్లలును తన యింటివారును నీతి న్యాయములు జరిగించుచు యెహోవా మార్గమును గైకొనుటకు అతడు వారికాజ్ఞాపించునట్లు నేనతని నెరిగియున్నాననెను" (ఆది 18:19).

మనము ఇంతవరకు చూచిన నిబంధన ఎల్లప్పుడు కృపకు సంబంధించినదై యుండి మనంతట మనము చేసుకోలేనట్టి విషయాన్ని మన కొరకు దేవుడు చేయడాన్ని చూసాము. అబ్రహాముతో దేవుడు చేసిన నిబంధనలో కూడా ఆ విధముగానే ఉన్నది.

లోకమునకు దేవుని యొక్క రక్షణ ప్రణాళికను ప్రకటించుటకు ఆయనకు సహాయకారిగా ఉండుటకు తన కృపలో దేవుడు అబ్రహామును ఎన్నిక చేసుకున్నాడు. అయితే దేవుని యొక్క నిబంధన వాగ్దానములు నెరవేరాలంటే, అబ్రహాము నీతిననుసరించి నడుచు కొనుట మరియు విశ్వాసముతో దేవునికి విధేయుడై జీవించుటతో జత చేయబడి ఉన్నది.

అబ్రాహాము వైపు నుండి దేవుని యెడల విధేయత లేకపోతే దేవుడు అతనిని ఉపయోగించుకోలేక పోయేవాడు.

కృప మరియు ధర్మశాస్త్రము ఏవిధముగా సంబంధము కలిగియున్నవో అనే విషయాన్ని ఆది 18:19 నిరూపించుచున్నది. ఇందులో అబ్రహాము మరియు అతని కుటుంబము విధేయత కలిగి జీవిస్తారనే సత్యము బయలుపర్చబడినది. విశ్వాసము మరియు క్రియలు అవి ఉండవలసిన రీతిలో సన్నిహితముగా కలిసి ఉన్నట్లు ఇక్కడ చూడగలము (యాకోబు 2:17).

**ఆది 18:19లోని మాటలు ఏవిధముగా కూర్చబడెనో ముఖ్యముగా చివరి భాగము ఏమి చెప్పుచున్నదో పరిశీలించండి? అది అబ్రహాము యొక్క విధేయతను గూర్చి ఏమి వివరించుచున్నది? విధేయత ద్వారానే రక్షణ కలుగును అనునది నిజమైన విధానము కాకపోయినను, ఇక్కడ విధేయతకు ఎటువంటి ప్రధాన్యత యివ్వబడెను? ఈ వాక్యము ప్రకారము విధేయత లేకుండా నిబంధన నెరవేరుతుందా? మీ జవాబును వివరించండి.**

---------------------------------------------

---------------------------------------------

నిబంధన నెరవేరుట ద్వారా కలుగు ఆశీర్వాదాలను అనుభవించాలని కోరుకునేవారు కొన్ని షరతులను నెరవేర్చవలసియున్నారు. నిబంధనను స్థాపించుటకు షరతులు అవసరము లేదు గాని నిబంధన ఆశీర్వాదములు పొందాలనుకునేవారు ప్రేమ, విశ్వాసము మరియు విధేయతతో స్పందించవలసియున్నారు. దేవునికి మరియు మానవులకు మధ్య ఉన్న సంబంధమును అది విశదపరచును లేక ప్రత్యక్షపరచును. దేవుడు చేసిన నిబంధన వాగ్దానములను పొందాలనుకుంటే మనుష్యులు దానికి విధేయత చూపవలసియున్నారు.

అవిధేయత చేత నిబంధనను ఉల్లంఘించిన యెడల దాని ద్వారా బాంధవ్యమునకు అవిశ్వాసము చూపించినట్లవుతుంది. నిబంధన ఉల్లంఘించినపుడు నిబంధనా ఆశీర్వాదములను పొందుటకు ఉన్న షరతులను ఉల్లంఘించినట్లవుతుంది. అటువంటి ఉల్లంఘన జరిగినప్పుడు నిబంధన ఆశీర్వాదములు పొందుటకు వీలుండదు.

**ప్రభువైన దేవునితో మీకున్న అనుభవమును బట్టి విధేయత ఎందుకు అంత ప్రాధాన్యతతో కూడుకున్న విషయమో గ్రహించగలరా? అవిధేయత వలన నిబంధన వాగ్దానాల యొక్క నెరవేర్పు జరగదని నీ సొంత అనుభవము నుండి గాని, బైబిలు నుండి గాని కొన్ని విషయాలను వివరించగలరా? వాటికి పరిహారము ఏమిటి?**

**శుక్రవారం** **ఏప్రిల్ 23**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్, 'పితరులు మరియు ప్రవక్తలు' నుండి 'అబ్రహాముకు వచ్చిన పిలుపు' పుటలు 125-131; అపొ॥కార్యముల నుండి "యూదుడు మరియు అన్యుడు" పుటలు 188-200 చదువుడి.

మేఘాలలో ఏర్పడే ధనుస్సు దేవుడు నోవహుతో చేసిన నిబంధనకు గురుతు. (ఆది 17:10) చదివి దేవుడు అబ్రహాముతో చేసిన నిబంధనకు గురుతు ఏమిటో కనుగొనుడి?

"సున్నతి" పొందవలెను అనునది ఈ కారణములను బట్టి దైవ సంకల్పితమైనది.

1. అన్యజనాంగమునుండి అబ్రహాము యొక్క సంతానమును గుర్తించుట కొరకు (ఎఫెసి 2:11) .
2. యెహోవా చేసిన నిబంధన శాశ్వతముగా గుర్తుంచుకొనుటకు (ఆది 17:11)
3. నీతి విషయములో పవిత్రముగా ఉండుటకు ప్రోత్సహించుట కొరకు (ద్వితి 10:16).
4. విశ్వాసమువలనైన నీతిని ముద్రగా సూచించుటకు (రోమా 4:11)
5. హృదయసంబంధమైన సున్నతికి సూచనగా ఉండుటకు (రోమా 2:29)
6. క్రైస్తవ ఆచారమైన బాప్తిస్మము పొందాలని సూచించుటకు (కొలస్స 2:11,12)

– ఎస్ డి ఎ బైబిలు వ్యాఖ్యానము, సంపుటి 1, పుటలు 322, 323.

ఈ లోకము అంతమయ్యే వరకు దేవుని యొక్క వాగ్దానమునకు గురుతుగా ఉన్న ధనుస్సు నిలిచియుండును. అయితే సున్నతి పొందుట ఒక గురుతుగా ఉండదు. దేవునియందు తనకున్న విశ్వాసము ద్వారా తాను పొందిన నీతికి (నీతిమంతుడుగా పరిగణింపబడుట) చిహ్నముగా అబ్రహాము సున్నతి పొందెనని అపొస్తలుడైన పౌలు వివరిస్తున్నాడు. (రోమా 4:11) అయితే శతాబ్దాల తరబడి ధర్మశాస్త్రమునకు విధేయత చూపుట ద్వారా రక్షణ లభ్యమవుతుందనే అర్ధమును కలుగజేయుటకు సున్నతి ఉందనుకునేవారు. నూతన నిబంధన కాలము నాటికి బైబిలు సంబంధమైన భావమును 'సున్నతి' కోల్పోయినది. దానికి బదులుగా యేసుక్రీస్తునందున్న విశ్వాసమే విధేయతతో కూడిన మార్పు చెందిన జీవితానికి నడిపిస్తుంది. గలతీ 5:6; 6:15 మరియు 1 కొరింథీ 7:18,19.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. విశ్వాసము మరియు క్రియలకు మధ్యవున్న సంబంధమును గూర్చి చర్చించండి. వాటిలో ఒకటి లేకుండా వేరొకటి ఉండగలదా? ఉండలేకపోతే ఎందువలన ఉండలేదు?
2. అబ్రహాము పరీక్షించబడినట్లు అనేకమంది పరీక్షింపబడుచున్నారు. దేవుడు పరలోకము నుండి వారితో మాట్లాడుచుండగా వారు ఆ మాటలను వినరు. అయితే ఆయన వారిని తన వాక్యము ఏమి బోధిస్తుందో దాని ద్వారా వారితో మాట్లాడుదురు. దేవుడు వారిని పిలిచినపుడు వారు వారి ఉద్యోగాలను లాభాలను విడిచిపెట్టి దేవుడు చెప్పిన విధముగా చేయవలసి వస్తుంది. –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 126, 127 దేవుని పిలుపును అంగీకరించిన మీకు తెలిసిన వారిని గూర్చి చర్చించండి.

## పాఠము యొక్క సారాంశము

దేవుడు అబ్రహామును పిలిచి తనతో ఒక ప్రత్యేకమైన బాంధవ్యమును కలిగియుండమని చెప్పెను. దేవుని ప్రణాళిక ప్రకారము ఆయన యొక్క రక్షణ ప్రణాళికను లోకమునకు అబ్రహాము ప్రకటించవలసియున్నది.

★★★